
# దెయ్యాలు ఉన్నాయా?




— శివకుమార్

ఫస్ట్ క్లాస్ కంపార్ట్‌మెంట్‌లో వెళుతున్న నాకు చాలా విసుగ్గా వుంది. రైల్లో నిద్ర పట్టి చావదు. నాలుగు బర్తులూ ఫిలప్ అయితే నాలా నిద్ర పట్టని పాసెంజర్‌తో బాతాఖానీ అయినా కొట్టవచ్చు.

నా ఖర్మ. ఆ బాక్స్‌లో నేను ఒకడినే వున్నాను. ఎవరైనా వస్తే బాగుండును అనుకుంటున్నాను.

రైలు కదల పోతుండగా వాణి సూట్‌కేసులో అదరాబదరా కంపార్ట్‌మెంట్‌లోకి ఎక్కింది.

నాకు ఆశ్చర్యం... ఆనందం ఒక్కసారి కలిగాయి.

కాలేజీ రోజులో వాణి నా కలల రాణి. ఓ కాలేజీ బ్యూటీ... ఒక్కసారి నేను ప్రేమ లేఖ రాసినట్టే కూడా గుర్తు. ఆమె అది చదివి చెంప దెబ్బకొట్ట లేదు. రిప్లయీ ఇవ్వలేదు.

దాంతో ఆ ప్రేమ గుప్తంగా వుండి పోయింది.

అలాంటిది ఇన్ని సంవత్సరాల తరువాత రైల్లో ఇలా...

'హల్లో వాణీ' అన్నాను ఎగ్జయిట్ అవుతూ...

'హాయ్ కృష్ణా...' ఎలా వున్నావు. 'ఏం చేస్తున్నావు...' అంది ఆప్యాయంగా.

'మెడికల్ రిప్రజెంటేటివ్‌గా సెటిల్ అయ్యాను. ఉద్యోగంలో సెటిల్ అయ్యాను కాని ఒక ఊళ్ళ ఉద్యోగం సెటిల్  కానివ్వరు కదా. అందు కని సెలవు పెట్టి మా అమ్మగారిని చూద్దామని బయలుదేరాను' అన్నాను.

'వెరీ గుడ్.. మంచి కంపెనీ దొరికావు. ఒక్కతిన్నీ బయలుదేరాను. ప్రయాణం బోరు కొడుతుంది అనుకున్నాను అంది వాణి. ఆమె చేతుల్లో పుస్తకం మీద పడింది నా దృష్టి.

'దెయ్యాలున్నాయి...' పుస్తకం టైటిల్ విచిత్రంగా కనబడింది నాకు. కాలేజీలో వాణి పెద్ద నాస్తికురాలు. ఆమెకు ఆచారాలన్నా మూఢ నమ్మకాలన్నా అసహ్యం. మాటల్లో కమ్యూనిస్ట్ భావాలు కనపడుతూ వుండేవి.

అలాంటిది వాణి దగ్గర ఈ పుస్తకం.

'ఏవిటి నీ దగ్గర ఇలాంటి పుస్తకం... ఆశ్చర్యంగా అన్నాను.

గల గలా నవ్వింది వాణి 'ఏమిటి... 'నేను ఇంకా కాలేజీ భావాల్లోనే వున్నానని అనుకుంటువా' అంటూ

'అంటే దెయ్యాలున్నాయని నువ్వ నమ్ముతున్నావా ఇప్డుడు ' నాకింకా నమ్మకం కలగక అడిగాను.

'చెప్పలేం కృష్ణా. ఈ సైన్స్ యుగంలో కూడా ఒక ముమ్మిడివరం బాలయోగి అన్నపానాదులు మానీ అద్భుత  తపస్సు చెయ్యడం మనకు తెలుసు. పుటపర్తి సత్యసాయిబాబా గారు చేస్తున్న

వండర్స్ చూస్తూనే వున్నాం. జైల్లో శిక్ష అనుభవిస్తున్న మంగమ్మ అవ్వ జైల్లోనే లింగాలు తీస్తోంది అని పేపర్లో చదివాం. ఇదంతా ఎలా సాధ్యం అయింది అన్నది సైన్స్‌కు అందనిది ఇదంతా ట్రాష్ అనే హేతువాదం మన సమాజంలో వుంది. ట్రాష్ అన్న ఏ హేతువాదీ అన్నపానాదులు మానలేక పోయాడు. అది ట్రాష్ అన్నది నిరూపించ లేక పోయాడు. ఒకటి మాత్రం ష్యూర్. దేవుడు వున్నాడు అంటే దెయ్యం కూడా వుంది అనుకో వచ్చు కదా' అంది లాజికల్‌గా.

వాణి వాదన నిజం అనిపించింది. అసలు అదే ఆమెలో వున్న గొప్పతనం. దేవుడు లేదు అని కాలేజీలో వాదిస్తే లేదు అనిపించేది. ప్రతీదీ సూటిగా మాట్లాడుతుంది. ఆ కంఠంలో ఒక కమాండ్ వుంది.

దానికి మంత్ర ముగ్దులులా కట్టు బడాల్సిందే.

'పోనీ లెద్దు... చాలా ఏళ్ళకు కలుసుకున్నాం. ఈ సమయంలో ఆ దెయ్యాలు గొడవెందుకు... ఏద యినా ప్లెజంట్ విషయాలు మాట్లాడుకుందాం. అన్నాను.

ఆ తరువాత ఎన్నో కబుర్లు చెప్పకున్నాం. కబుర్ల లోనే తెలిసింది. ఆమె కూడా రామారావుపేటలోనే వుంటోందని. ఎడ్రస్ నోట్ చేసుకున్నాను.

అలాగే కబుర్లలోనే ఆమె నిద్రపోయింది.

నిద్రలో మరీ అందంగా వుంది.

బెడ్ లైట్ కాంతిలో మతి పోగొడుతోంది. అతడి పెదవులు ఒక్కసారి ముద్దు పెట్టుకోవాల నిపించింది.

అమ్మో...

ఆమెకు తెలిస్తే ఎంత అసహ్యంగా వూహించు కుంటుంది.

ఎలా తెలుస్తుంది ఆమె గాఢ నిద్రలో వుంది.

ఆమెను లైఫ్ పార్టనర్ చేసుకోవాలని ఒకప్పుడు ఎన్నో కలలు కన్నాను. అది సాధ్యం కాలేదు.

ఈ ఛాన్స్ మిస్ అయితే మరి దొరకదు.

జీవితాంతం అపూర్వంగా ఈ జ్ఞాపకం మిగిలి పోతుంది.

కాని ఆమె నన్ను అస్యహించుకుంటే....

చాచి చెంప మీద కొడితే?

ఒక ఆత్మీయురాలిలా నమ్మకంతో నిర్మలంగా మాట్లాడిన ఆమె కళ్ళలో అసహ్యం నేను చూడగ లనా?

"నాలో సంఘర్షణ....

నా ఒళ్ళు వేడెక్కి పోతోంది.

ఒకేసారి....

ఒకే ఒక్క సారి...

జీవితాంతం మిగిలి పోయే చిరు జ్ఞాపకం

ఒకే ముద్దు అనుకుంటూ లేచాను.

విచిత్రం.

ఆమె కళ్ళు తెరిచింది. 'ఏమిటలా వున్నావ్?' అంది.

సిగ్గు పడి పోయాను. నాలో రేగిన సంఘర్షణ ఆమెకు ఎలా చెప్పను. చిరు నవుతో పలకరిస్తున్న ఆమెకు నాలో కలిగిన వికృత భావం తెలిస్తే...?

'ఏం గాదు' అనుకున్నాను.

'ఏమిటి కృష్ణా ... నిద్ర పట్టడం లేదా?' అంది.

నేను మాట్లాడ లేక పోయాను.

యూ సిల్లీ మాట్లాడవే అంటూ చెయ్యి పట్టుకుని లాగింది.

అంతే...




## రబ్బర్ బ్యాండ్

"మీలో ఎవరైనా రబ్బరుబ్యాండ్ తగిలిం చిన నోట్లకట్టను పోగొట్టుకున్నారా?" బ్యాంక్ కొచ్చిన కస్టమర్లను ప్రశ్నించాడు ఓ ఆక తాయి కుర్రాడు.

నేనంటే నేనని ముగ్గురు, నలుగురు ఆశగా ముందుకొచ్చారు.

"అయితే నాకు ఈ రబ్బరుబ్యాండ్ మాత్రం దొరికింది" అంటూ దాన్ని సాగదీస్తూ చెప్పాడా కుర్రాడు.

– చెన్నాప్రగడ, విజయవాడ

నన్ను నేను నిగ్రహించు కోలేక పోయాను. అమాంతం ఆమెను కౌగిలించుకున్నాను.

ఆమె పెదవులు అందుకున్నాను.

ఆమె రెండు చేతులు నన్ను ఆర్తిగా హత్తుకు న్నాయి.

ఆమె ముఖమంతా ముద్దులు కురిపించాను.

నా ఆవేశం ఆమె భరించ లేనట్లు వుంది.

అయినా ఆమె శరీరాన్ని నలిపేస్తున్నాను.

బట్టల వేరయ్యాయి.

మా శరీరాలు నాగు పాముల్లా పెన వేసుకు న్నాయి.

కాలం ఆగినట్లు అయింది.

అలసిపోయి సొలసి పోయి ఆమె ఎద మీద వాలిపోయాను.

ఆప్యాయంగా తల నిమురుతూ 'నేనంటే ఇంత ఇష్టమా కృష్ణా' అంది వాణి...

'ఇష్టమూ..' నువ్వంటే నాకు ప్రాణం...' అన్నాను.

'అయితే మా ఇంటికి తప్పకుండారా.. ఇంకో సారి నీకు మంచి కంపెనీ ఇస్తాను' అంది చిరునవ్వుతో...

'థాంక్‌యూ... థాంక్‌యూ వెరీమచ్ వాణీ' అన్నాను.

నా మనస్సు గాల్లిలో విహరిస్తోంది.

ఇంటికి వెళ్ళి అమ్మ ఆప్యాయతలో మునిగి పోయినా వాణే నాకు గుర్తుకు రాసాగింది.

వాటె నైస్ కంపెనీ.

వాణి తన ఇంటికి రమ్మంది.

వెళితే?

ఏదో రైల్లో లక్కీగా దొరికింది ఛాన్స్.

వాళ్ళింట్లో ఎలా?

పోనీ సరదాగా బాతాఖానీ కొట్టి రావచ్చు అను కుంటూ 'అమ్మా ఆలా వాణి ఇంటికి వెళ్ళి వస్తాను' అన్నాను.

'వాణా ... ఏ వాణిరా?' అంది అమ్మ అర్థంకాక.

'అదేనమ్మా... సుబ్బారావుగారి అమ్మాయి ఇంజ నీరు గారు. వాళ్ళ అమ్మాయి నాతో చదువు కుందిగా...' అన్నాను.

అమ్మ ముఖం బాధగా మారింది. 'ఆ అమ్మాయి ... పాపం' అంది.

'ఏం ఆ అమ్మాయికేం. లక్షణంగా వుంటుంది' అన్నాను.

'అదే రా నా బాధ. ఎంత అందంగా వుండేది. పాపం ఎవరినో ప్రేమించిందట. వాడు మోసం చేశాడు. కిరసనాయిలు పోసుకుని చచ్చిపో యింది. క్రితం నెలే ... వాళ్ళు వుండేది రామారావుపేటలోనే కదా' అంది.

'అదేవిటమ్మా... ఆమె మొన్న నాతో రైల్లో వచ్చింది. మేం కలిసి కాలేజీలో కబుర్లు చెప్ప కున్నాం. నువ్వు ఎవరనుకున్నావో పైగా నన్ను వాళ్ళింటికి రమ్మని కూడా పిలిచింది అన్నాను.

తెల్లబోయింది అమ్మ. ఆ అమ్మాయి నీతో రావడం ఏవిట్రా... ఎవరు చూసి ఎవరనుకున్నావో' అంటూ...

'బావుందమ్మా. నా ఫ్రెండ్ నాకు తెలీదా... ఇప్పడే వస్తానుండు' అంటూ వాళ్ళింటికి పరిగె ట్టాను.

ఆ ఇంట్లో దండ వేసివున్నవాణి ఫోటో చూసి దిగ్భ్రాంతి చెందాను.

అదే చిరునవ్వు.

'నేనంటే నీకు అంత ఇష్టము' అంటున్నట్లు వుంది.

నాకు భూమి క్రింద నేల కదలుతున్నట్టు అనిపిం చింది. ఇంటికి ఎలా చేరానో తెలియదు. ఆ దెబ్బతో మంచం ఎక్కినవాడిని పది రోజులు వరకూ లేవలేదు. రాత్రులు వంటరిగా ఇంక ఎప్పడూ అప్పటి నుంచి ప్రయాణం చెయ్యలేదు. ◆